***RELEASED FROM***

***CPI(M) state office***

H.No. 27-28-12, CPI(M) State Committee Office

Yamalavari Street, Governor Pet, Vijayawada -2

☎ 0866 - 2577202

E-mail: cpimap@gmail.com

# CPI - CPI(M)

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,

తేది : 24 జూలై, 2018.

## అక్రమ అరెస్టుకు ఖండన

కేంద్రం చేసిన విద్రోహానికి నిరసనగా ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకహెూదా, విభజన హామీల అమలుకోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న బంద్‌పై రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధాన్ని ప్రయోగించడాన్ని సిపిఐ, సిపిఐ(యం) పార్టీలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. బంద్‌లో పాల్గొనే నాయకులు, కార్యకర్తలను దారిలోనే అడ్డగించి ముందస్తు అరెస్టు చేయడం గర్హనీయం. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

నాలుగు సంవత్సరాలపాటు బిజెపితో అంటకాగిన తెలుగుదేశం రాష్ట్రానికి అన్యాయం జరిగిందంటూ ఇప్పుడు గగ్గోలు పెడుతోంది. ప్రత్యేకహెూదా కావాలంటూ దీక్షలు చేసిన తెలుగుదేశం ప్రభుత్వం నేడు జరుగుతున్న బంద్‌ను విఫలం చేయడానికి నిర్బంధాన్ని ప్రయోగించడం ఆక్షేపణీయం. ప్రత్యేకహెూదా కోరుతూ జరిగే ఆందోళనను అణగద్రొక్కడం అంటే పరోక్షంగా ప్రత్యేకహెూదా ఉద్యమాన్ని నీరుగార్చడమే. ఇప్పటికైనా ప్రభుత్వం తన రాజకీయ ప్రయోజనాల కోసం ఉద్యమాన్ని అణిచివేసే చర్యలు విడనాడాలని, రాష్ట్రానికి న్యాయంగా దక్కాల్సిన ప్రత్యేకహెూదా, విభజన హామీల అమలు కోసం కేంద్రంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేస్తున్నాము. వివిధ తరగతులు చేసే పోరాటాలకు నైతికంగా మద్దతు ఇవ్వాలని కోరుతున్నాము. అరెస్టు చేసిన వారందరినీ విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

(పి.మధు)
సిపిఐ(యం)

(కె.రామకృష్ణ)
సిపిఐ